# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 1 | సంచిక: 313 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 17 ఫిబ్రవరి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


## హ్యాట్రిక్‌పై బీజేపీ గురి



మిత్రపక్షాలతో కలిసి
400పైగా స్థానాల్లో గెలుపుకు ప్లాన్
నేటినుండి ఢిల్లీ వేదికగా బీజేపీ
జాతీయ స్థాయి సమావేశాలు
దిశానిర్దేశం చేయనున్న
ప్రధాని మోదీ

2లో..



## 'గృహ జ్యోతి'కి ఆధార్ తప్పనిసరి

2

బయోమెట్రిక్ పనిచేయకుంటే ఐరిస్



## రాష్ట్రంలో మరో 25 మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత ఉదయం): తెలంగాణలో బదిలీల పర్వం కొనసాగుతున్నది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం బదిలీలు చేపడుతున్నది. ఇప్పటికే రెవెన్యూశాఖలో పెద్ద ఎత్తున అధికారులను ..మిగతా 2లో

### కులగణన తీర్మానానికి

# అసెంబ్లీ ఆమోదం

### అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానం

### కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన బీఆర్ఎస్



హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత ఉదయం): కులగణనపై తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. సుదీర్ఘ చర్చ అనంతరం తీర్మానాన్ని ఆమోదిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. కులగణన తీర్మానానికి తెలంగాణ శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో సమగ్ర కులగణన, సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేకు మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో తీర్మానం ప్రవేశపెట్టగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ దీన్ని స్వాగతిస్తూనే కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు, మంత్రులకు మధ్య వాడీ వేడీ వాదనలు సాగాయి. ఈ తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని.. చట్టబద్ధత ఉంటేనే ఈ కార్యక్రమం ఫలవంతమవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. న్యాయ విచారణ కమిషన్ వేయాలని.. బిల్లు కోసం అసెంబ్లీ సమావేశాలు పొడిగించాలని కోరారు. కులగణన కోసం బిల్లు తెస్తే తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. రెండ్రోజుల్లో బిల్లును ఆమోదించుకుందామని అన్నారు. అయితే, దీనిపై స్పందించిన మంత్రి పొన్నం.. కులగణనకు చిత్తశుద్ధి అవసరమని, బిల్లు కాదని అన్నారు. కాగా, ఈ తీర్మానంపై చర్చ అనంతరం సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం అసెంబ్లీ వాయిదా పడింది. శుక్రవారం ఇరిగేషన్ శాఖపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనుంది. అసెంబ్లీలో కులగణన తీర్మానాన్ని తాము స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కానీ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంలో స్పష్టత లేదని.. దీనిపై క్లారిటీ ఇవ్వాలని అన్నారు. 'జనం, కులం అంటూ ద్వంద్వ వైఖరి కనిపిస్తోంది. జనగణన చేసే హక్కు రాష్ట్రాలకు లేదు. కులగణన మాత్రమే చేసే హక్కు ఉంటుంది. తీర్మానానికి చట్ట బద్ధత అయినా కల్పించాలి. లేదా న్యాయపరంగా అయినా ముందుకు వెళ్లాలి. ఎలాంటి చట్ట బద్ధత లేకుండా తీర్మానం పెడితే లాభం ఉండదు. కులగణన చేపట్టిన ఆయా రాష్ట్రాలు న్యాయపరంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.' అని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అయితే, పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించారు. తీర్మానం కాదు చట్టం చేయాలని అన్నారు. భవిష్యత్తులో ..మిగతా 2లో



# దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తాం

### ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపు

### త్వరలోనే విధివిధానాలు రూపకల్పన

### దళిత బంధుపై అసెంబ్లీలో భట్టి కీలక ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత ఉదయం): ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, విధివిధానాలు రూపొందించిన తర్వాతే పథకాన్ని ముందుకు తీసుకువెళతామని చెప్పారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు అసెంబ్లీలో భట్టి సమాధానమిస్తూ.. ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి ప్రాధాన్య మిచ్చినందున ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించిందన్నారు. కేటాయింపులు చేసినా గత ప్రభుత్వం రూ.17 వేల కోట్ల నిధులు విడుదల చేయడంలో విఫలమైందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ గృహాలు, బడ్జెట్ కేటాయింపులపై భట్టి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేతల సూచనలను స్వాగతించిన డిప్యూటీ సీఎం, యువతకు ఉ ద్యోగాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని , ఈ క్రమంలోనే టీఎస్‌పీఎస్సీ ప్యానెల్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. కమిషన్‌కు అవసరమైన సిబ్బందిని నియమించిన తర్వాత నోటిఫికేషన్‌లు జారీ చేస్తామని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రూ.7,11,911 కోట్ల బడ్జెట్‌యేతర అప్పులు చేసిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలకు ఇచ్చిన సమాధానంలో, మొత్తం ఆరు హామీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. %ఖీ=దీవీ% పరిమితుల ప్రకారం రుణం తీసుకోవాలన్నారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చాలని చెప్పారు. రైతు భరోసాకు రూ.15,075 కోట్లు, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకానికి రూ.7,740 కోట్లు, గృహజ్యోతికి రూ.2,418 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్‌కు రూ.723 కోట్లు సహా ఆరు హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.53,196 కోట్లు కేటాయించిందని భట్టి తెలిపారు.




తెలంగాణ రాష్ట్ర ప్రధాత
బంగారు తెలంగాణ నిర్మాత
తెలంగాణ జాతిపిత.. జన హృదయ నేత
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి
కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు

పి సబితా ఇంద్రారెడ్డి
మాజీమంత్రి, ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం


### సమ్మక్క సారక్క జాతరకు

## కేంద్ర ప్రభుత్వం నిధులు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన

2



## ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య

### నామినేటెడ్ పదవుల నియామకాలు షురూ



హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత ఉదయం): రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవుల పందేరానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్‌గా వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుసేన్‌ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ అధికారిక తెలంగాణ మాస పత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా కోడూరి శ్రీనివాస్‌రావును నియమించింది. స్టేట్ ఫైనాన్స్ కమిషన్‌లో సభ్యులుగా ఎం రమేశ్, సంకేపల్లి సుధీర్‌రెడ్డి, మాలోత్ నెహ్రూ నాయక్‌ను నియమించింది. రెండు మూడు రోజులలో మరిన్ని నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులు జారీ కానున్నట్టు తెలిసింది.

### బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లో చేరిన

## ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి దంపతులు

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ మరో షాక్ తగిలింది. కాంగ్రెస్‌లో పలువురు బీఆర్ఎస్ నేతలు చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి దంపతులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఆయన భార్య, వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. కండువా కప్పి పార్టీలోకి టీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షి ఆహ్వానించారు. వీరితో పాటు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సునీతా మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. రాజీనామా లేఖను కేసీఆర్‌కు పంపారు. ఫిబ్రవరి 8న పట్నం మహేందర్ రెడ్డి ..మిగతా 2లో



ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# సమ్మక్క సారక్క జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత ఉదయం): మేడారం భక్తులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఆదివాసీ జాతర అయిన మేడారం సమ్మక్క సారక్క జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా కేంద్రం సమ్మక్క సారక్క మేడారం జాతర నిర్వహణకు 3 కోట్లు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున అబిడ్స్‌లో రామ్‌జీ గోండ్ మెమోరియల్ ట్రైబల్ ఫ్రీడమ్ ఫైటర్స్ మ్యూజియం ఏర్పాటుకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి జి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ %ఱ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కూడా ఈ కార్యక్రమానికి హాజరు కాగా.. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా, పర్యాటక మంత్రిత్వ శాఖ ద్వారా రూ. సమ్మక్క సారక్క మేడారం జాతర నిర్వహణకు 3 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. నిర్మల్ కేంద్రంగా బ్రిటిష్ దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు రామ్‌జీ గోండ్.. అని.. రాష్ట్ర రాజధానిలో రామ్ జీ గోండ్ పేరిట మ్యూజియం ఏర్పాటు చేయడం గిరిజనులకు గర్వకారణమన్నారు. తెలంగాణ ఆదివాసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన రామ్‌జీ గోండ్ పేరిట ఈరోజు గిరిజన స్మారక మ్యూజియానికి భూమిపూజ చేస్తున్నామన్నారు. ఆదివాసీల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ 285వ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించడం మరియు సంరక్షించడం, గిరిజన వర్గాల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం పోరాడి గిరిజనులు పెద్ద సంఖ్యలో అమరులయ్యారన్నారు. వారి చరిత్ర నేటి తరానికి తెలియాలనే దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నవంబర్ 15వ తేదీని జనజాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించడం ద్వారా గిరిజన సంప్రదాయాలను గౌరవించడంతోపాటు గిరిజనుల



సేవలను గుర్తించింది%ూ% నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలోని ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని భారత ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కూడా మంత్రి నొక్కి చెప్పారు. పార్లమెంటులో బిల్లు ఆమోదించామని.. గిరిజన దేవతలు.. సమ్మక్క సారక్కకు నివాళిగా విశ్వవిద్యాలయానికి సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అని పేరు పెట్టామన్నారు. ఈ గిరిజన యూనివర్సిటీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూమి ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేసిందని, కేంద్ర ప్రభుత్వం మొదటి విడతగా మొత్తం రూ.889 కోట్ల నిధులు మంజూరు చేసిందని మంత్రి వివరించారు. తెలంగాణలోని గిరిజన వర్గాల కోసం అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా మాసాబ్ ట్యాంక్‌లో 6.5 కోట్ల రూపాయల కేంద్ర నిధులతో గిరిజన పరిశోధనా సంస్థను ప్రారంభించామన్నారు. గిరిజన వర్గాలలో విద్యను ప్రోత్సహించేందుకు కేంద్రం రూ.420 కోట్లతో తెలంగాణలో 17 ఏకలవ్య విద్యాసంస్థలను ప్రారంభించామన్నారు. సమాజంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన వర్గాలను గుర్తించి తాండాలను అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ.25 వేల కోట్లతో 'ప్రధానమంత్రి జన్మం' పథకం పేరుతో పథకాన్ని ప్రారంభించారన్నారు. భూపాలపల్లి, ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తోందన్నారు. తెలంగాణలో కూడా పర్యాటక శాఖ తరపున అభివృద్ధి చేస్తున్నామని.. తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపమైన బతుకమ్మ, బోనాల పండుగలకు కేంద్ర ప్రభుత్వం తరపున పెద్దఎత్తున సహాయ సహకారాలు అందించామన్నారు. గత యూపీఏ హయాంలో గిరిజన మంత్రిత్వ శాఖ రూ.4,200 కోట్లు ఉండగా, నరేంద్ర మోదీ ప్రభుత్వంలో రూ.13,000 కోట్లకు పెరిగిందన్నారు. అటవీ హక్కుల చట్టం కింద 1.8 కోట్ల ఎకరాలకు పైగా సుమారు 25 లక్షల భూమి పట్టాలు పంపిణీ చేశామన్నారు. ఇంకా, గిరిజన వర్గాల జీవించే హక్కు, జీవనోపాధిని కాపాడేందుకు 87 మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ (%వీఫీూ%) కనీస మద్దతు ధర (%మీూా%) కింద కవర్ చేశామన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం దేశవ్యాప్తంగా రూ.17 వేల కోట్లను వెచ్చిస్తోందన్నారు. మారుమూల గిరిజనుల చికిత్స కోసం 'సికిల్ సెల్ అనీమియా' పథకాన్ని నిర్వహిస్తున్నామని.. 33 లక్షల మంది గిరిజన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఐదు రకాల ఉపకార వేతనాలు అందిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 25 లక్షల గిరిజన కుటుంబాలకు 1.8 కోట్ల ఎకరాల భూమి ఇచ్చామని.. రానున్న రోజుల్లో కూడా గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర-రాష్ట్రాల సహకారంపై కూడా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. గిరిజన మ్యూజియం కోసం భూమిని కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో సైనిక్ స్కూల్, సైన్స్ సిటీకి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ మ్యూజియం కోసం భూమి కేటాయించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు రాసినా స్పందించలేదు. గత 9 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధికి కేంద్రం రూ.9 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే గత ప్రభుత్వం కేంద్రంపై బురదజల్లిందన్నారు. రామ్‌జీ గోండ్ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం కోసం కేంద్ర ప్రభుత్వం మొదట 2019-20లో రూ.15 కోట్లు మంజూరు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. భారత ప్రభుత్వ అపెక్స్ కమిటీ ఆగస్టు 2023లో రూ. అదనపు మొత్తానికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందన్నారు. 10 కోట్లు, పనుల పురోగతి ఆధారంగా విడతల వారీగా నిధులు విడుదలవుతాయన్నారు. దీనిని సకల సౌకర్యాలతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.




తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి.
బంగారు తెలంగాణ నిర్మాత.. జన హృదయ నేత
కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు



వి. మల్లేష్ యాదవ్
బీసీ సెల్ అధ్యక్షులు,
మహేశ్వరం
నియోజకవర్గం


# హ్యాట్రిక్‌పై బీజేపీ గురి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 16 (ప్రభాత ఉదయం): దేశంలో మరోసారి అధికారంపై బీజేపీ ఫోకస్ పెట్టింది. హ్యాట్రిక్‌పై గురిపెట్టి.. టార్గెట్ 400 సీట్లలో గెలుపే లక్ష్యంగా కసరత్తు చేస్తోంది. సొంతంగా 375 స్థానాలు, మిత్రపక్షాలతో కలిసి 400పైగా స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే.. శనివారం నుంచి రెండురోజుల పాటుఫిబ్రవరి 17, 18 ఢిల్లీ వేదికగా బీజేపీ జాతీయ స్థాయి సమావేశాలు జరగబోతున్నాయి. జాతీయ సమావేశాలు జరగనుండగా.. పార్టీ విధానాలు, సంస్థాగత వ్యవహారాలపై చర్చిస్తారు. జాతీయ అధ్యక్షుడి ఎన్నికను ఆమోదించనుంది బీజేపీ కౌన్సిల్. అటు.. సమావేశాల తర్వాత ఏపీ సహా పలు రాష్ట్రాల్లో పొత్తుపై క్లారిటీ రానున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు, న్యూఢిల్లీలో 11,500 మంది ప్రతినిధులతో బిజెపి రెండు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనుంది. ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఈ సమావేశంలో ప్రసంగించనున్నారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు నిర్వహించే సమావేశాల మాదిరిగానే జాతీయ కౌన్సిల్ సమావేశాలను న్యూఢిల్లీలోని బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి "సమగ్ర సంస్థాగత ఎజెండా" ఉంటుందని, బీజేపీలో పార్టీ విధానాలు, అంతర్గత సంస్థాగత వ్యవహారాలపై చర్చ ఉంటుందని తెలిపారు. అజెండా వివరాలను తెలియజేస్తూ.. శనివారం జరిగే సమావేశంలో నడ్డా ప్రారంభోపన్యాసం చేస్తారని, మరుసటి రోజు మోదీ మాట్లాడతారని ప్రసాద్ తెలిపారు. రెండు తీర్మానాలు ఎజెండాలో ఉన్నాయని.. వచ్చే ఎన్నికలపై వివరణ చర్చిస్తామని ఆయన తెలిపారు. సభా వేదిక వద్ద 'విక్షిత్ భారత్ అభియాన్'పై ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 370 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. 543 స్థానాలకు గాను 400లకు పైగా అధికార కూటమికి గెలుపొందాలని ప్రధాని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారని, ఇకపై ఆ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.జాతీయ సమావేశాలకు ఏపీ, తెలంగాణ నేతలు ఢిల్లీ చేరుకుంటున్నారు. ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, సోము వీర్రాజుతోపాటు పలువురు కీలక నేతలు ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఇక.. తెలంగాణ నేతలు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌తోపాటు మరికొందరు రాత్రికి ఢిల్లీ చేరుకోనున్నారు. ఈ సమావేశాల్లో ఏపీలో పొత్తులపై చర్చకు రానుంది. ఆ తర్వాత పొత్తులపై ప్రకటన ఉంటుందని సమాచారం..

# 'గృహ జ్యోతి'కి ఆధార్ తప్పనిసరి

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత ఉదయం): 'గృహ జ్యోతి' లబ్ధిదారులకు ఆధార్ కార్డును తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత కోసమే ఆధార్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు వెల్లడించింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని క్షేత్ర స్థాయిలో డిస్కంలు అమలు చేయనున్నట్లు పేర్కొంది. డిస్కంలకు చెందిన సిబ్బంది క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చినప్పుడు కచ్చితంగా ఆధార్ చూపించాలని సూచించింది. అలాగే బయోమెట్రిక్‌ను తీసుకుంటారని, అది సరిగ్గా పనిచేయకుంటే ఐరిస్‌ను స్కాన్ చేస్తారని తెలిపింది. అదీ సాధ్యం కాకుంటే ముఖాన్ని ఫొటో తీసుకుంటారని ఉత్తర్వుల్లో వివరించింది. ఇవన్నీ సాధ్యం కానీ పక్షంలో లబ్ధిదారుడి ఆధార్ క్యూఆర్ కోడ్ సహాయంతో వివరాలు తెలుసుకోనున్నట్లు వెల్లడించింది.

## రాష్ట్రంలో మరో 25 మంది

# డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

మొదటి పేజీ తరువాయి...

బదిలీ చేసిన ప్రభుత్వం మరోసారి 25 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మల్టీజోన్-1, మల్టీజోన్-2 పరిధిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న తహశీల్దార్లను. ఈ ఏడాది జూన్ 30 నాటికి పదవీ విరమణ చేయనున్న మరో 17 మంది తహసీల్దార్లను ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసింది. మల్టీజోన్-1 పరిధిలో మొత్తం 81 మంది తహశీల్దార్లు, మల్టీజోన్-2 పరిధిలో మొత్తం 48 మంది తహశీల్దార్లకు స్థానచలనం కలిగించింది. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది.

# బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి దంపతులు

మొదటి పేజీ తరువాయి...

దంపతులిద్దరు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచే వీరు పార్టీ మారుతారనే ప్రచారం జోరందుకుంది. వాస్తవానికి పట్నం మహేందర్ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందే పార్టీ మారుతారని ప్రచారం జరిగింది. అయితే ఎన్నికలకు ముందు ఆయనకు కేసీఆర్ మంత్రి పదవిని కొట్టబెట్టారు. దీంతో వెనక్కి తగ్గారు. తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ పరిధిలో నలుగురు కాంగ్రెస్ నుంచి గెలవడంతో ఆయన కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు.



# కులగణన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణన చట్టం ఉండాలని, ఎలాంటి కోర్టు కేసులకూ అవకాశం ఉండకూడదని చెప్పారు. 'కులగణన పూర్తి కాగానే వెంటనే చట్టం చేస్తే బాగుంటుంది. ఈ ప్రక్రియ తర్వాత చట్టం ఎలాంటి పథకాలు అమలు చేయనుందో ముందే చెప్పాలి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.' అని పేర్కొన్నారు. ఎంబీసీలను మొదట గుర్తించినదే తెలంగాణ సీఎం కేసీఆర్ అని గంగుల ఈ సందర్భంగా అన్నారు. ఎంబీసీలకు మంత్రి పదవి ఇవ్వాలని.. బీసీ సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీహార్ లో ఇప్పటికే కుల గణన చేశారని, కానీ న్యాయపరమైన చిక్కులు వచ్చాయని గుర్తు చేశారు. ప్రతిపక్ష నేతల వ్యాఖ్యలకు సీఎం రేవంత్ కౌంటర్ ఇచ్చారు. బీసీ కులగణన విషయంలో ఎలాంటి అపోహలొద్దని.. బలహీన వర్గాలను బలోపేతం చేయడమే తమ ఉద్దేశమని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని అన్నారు. మంచి కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతోనే ఈ తీర్మానాన్ని సభ ముందుకు తెచ్చామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బయటపెట్టారా.? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బీసీ కులగణనపై మంత్రివర్గంలో తీర్మానం ప్రవేశపెట్టామని.. ఎవరూ అడగకుండానే సభలో ప్రవేశపెట్టామని అన్నారు. పాలితులుగా ఉన్న వారిని పాలకులుగా చేయడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించి వాళ్ల ఆర్థిక ప్రయోజనాలను నిలబెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. 'కులగణనపై చర్చను ప్రతిపక్షం తప్పుదోవ పట్టిస్తోంది. కులగణనను అమలు చేసే క్రమంలో న్యాయ, చట్టపరమైన చిక్కులపై అనుమానం ఉంటే సూచనలివ్వండి. అంతేకానీ, తీర్మానానికే చట్టబద్ధత లేదన్నట్లుగా మాట్లాడడం మనందరికీ మంచిది కాదు. మేం రహస్యంగా ఏమీ చేయడం లేదు. ఈ తీర్మానంపై రాష్ట్ర జనాభాలో అరశాతం ఉన్న వాళ్లకు బాధ ఉండొచ్చు. రాష్ట్రాన్ని గుప్పిట్లో పెట్టుకున్నాం. లెక్కలు బయటకు వస్తే 50 శాతం జనాభా ఉన్న వాళ్లకు రాజ్యాధికారంలో ఎక్కడ భాగం ఇవ్వాల్సి వస్తుందోనన్న బాధ ఉంటుందేమో.?. ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్ష నేత సభకు రావాలి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్తశుద్ధిపై మాకు ఎలాంటి అనుమానం లేదు. కానీ సహవాస దోషం అన్నట్టుగా కొంతమంది పక్కన కూర్చోవడంతో ఆయన్నూ తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇంత మంచి తీర్మానం చేసినప్పుడైనా దాన్ని స్వాగతించి సూచనలు చేయాల్సిందిగా కోరుతున్నాం. సహేతుకమైన సూచనలను మేం పరిగణలోకి తీసుకుంటాం.' అని రేవంత్ స్పష్టం చేశారు.



చింతరేవుల ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జడ్ పి చైర్మన్ సరిత

# చింతరేవుల ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

## జెడ్‌పి చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16(ప్రభాత ఉదయం)పెద్దచింతరేవుల గ్రామంలో వెలసిన చింతరేవుల ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజు శుక్రవారమ సాయంత్రం జెడ్పీ చైర్ పర్సన్ సరిత స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు జెడ్పీ చైర్ పర్సన్ కు శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అధికారులకు, ఆలయ సిబ్బందికి, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు జోషి చక్రపాణి,ఆలయ ధర్మకర్త సి.గిరిరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంజిపెట్ శంకర్, ఓబిసి అధ్యక్షుడు నల్లారెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ పద్మ రామాంజనేయులు, చిన్నపాడు ఆంజనేయులు, బండ్ల వెంకటేశ్వర రెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, జమ్మిచేడు ఆనంద్, నరేందర్ రెడ్డి, గార్లపాడు మల్లేష్, గౌని హన్మంతు, రాఘు, దామోదర్ రెడ్డి, రవి,గీతారెడ్డి, దీనేష్, కరాటే సత్యం, కొత్త గణేష్, చింతరేవుల సురేష్, తోట రాముడు, బీసన్న తదితరులు ఉన్నారు.

# మాతో టచ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు

## బండి సంజయ్ సంచలనం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత ఉదయం): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ పార్టీతో టచ్ లో ఉన్నారని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చెప్పారు. శుక్రవారం నాడు మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. బీఆర్ఎస్ కు చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీలు తమ పార్టీతో టచ్ లోకి వచ్చారని ఆయన చెప్పారు.పార్లమెంట్ ఎన్నికలను తమ పార్టీ సీరియస్ గా తీసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి మెరుగైన సీట్లను గెలుచుకుంటుందని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తో తమకు పొత్తు లేదని ఆయన చెప్పారు. బీఆర్ఎస్ తో తమ పార్టీకి పొత్తు ఉందని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. మెడకాయ మీద తలకాయ ఉన్న వారు ఎవరు బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోరన్నారు.అవినీతి పార్టీ తో ఎవరైనా పొత్తు పెట్టుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. తమ పార్టీ నుండి ఎమ్మెల్యేలు, ఎంపీలు చేజారకుండా కాపాడుకోవడం కోసమే కేసీఆర్ డ్రామాలాడుతున్నారని బండి సంజయ్ విమర్శించారు.బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటూ కేసీఆర్ మభ్యపెడుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై ఒకరిని ఒకరు తిట్టుకుంటూ బీజేపీపై చర్చ లేకుండా చేస్తున్నారన్నారు.తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సర్కార్ అవినీతి కాగ్ రిపోర్ట్ ద్వారా బయట పడిందని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్టును ఆయన ప్రస్తావించారు.కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని రిపోర్టు తేల్చిందన్నారు. నది జలాల విషయమై కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఆధిపత్యం కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన విమర్శలు చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ జైల్ లో వుండే వాడన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ కు బీజేపీ కే పోటీ ఉంటుందన్నారు.ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ అమలు చేయదన్నారు. ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ ను దెబ్బతీస్తాయని ఆయన విమర్శించారు. హైదరాబాద్ పార్లమెంట్ పై కూడా మేం దృష్టి పెట్టినట్టుగా చెప్పారు. బోగస్ ఓట్లను తొగలించడం పై మర్రి శశిధర్ రెడ్డి టీం వర్క్ చేస్తుందని తెలిపారు. హరీష్ రావు పై అన్ని పార్టీలు సాఫ్ట్ కార్నర్ తో ఉన్నాయన్నారు.కేసీఆర్ అవినీతి ని వ్యతిరేకించి వస్తే హరీష్ రావును బీజేపీలో చేర్చుకుంటామని బండి సంజయ్ చెప్పారు.



## బుద్వేల్‌లో శ్రీ రాధాకృష్ణ, శ్రీ సీతారామ సమేత శ్రీ కుసుమ హరనాథ బాబా

# మందిర నిర్మాణానికి భూమి పూజ



బుద్వేల్ లో శ్రీ కుసుమ హరనాథ బాబా మందిర నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, కమిటీ సభ్యులు



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు




బుద్వేల్ లో నిర్మించనున్న దేవాలయ నమూనా

బుద్వేల్, ఫిబ్రవరి16(ప్రభాత ఉదయం) : బుద్వేల్ శ్రీ కుసుమ హరనాథ బాబా మందిరం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రాధాకృష్ణ శ్రీ సీతారామ సమేత శ్రీ కుసుమ హరనాథ బాబా మందిరానికి శుక్రవారం భూమి పూజ చేశారు . వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన ఈ భూమి పూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైతే దేవతలు పూజింపబడతారో.... ఆధ్యాత్మిక చింతన ఎక్కువగా ఉంటుందో.... ఆ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు . అక్కడి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని తెలిపారు. బుద్వేల్ లో ఆధ్యాత్మిక చింతన ఎక్కువ అని అభినందించారు. శ్రీ కుసుమ హరనాథ బాబా మందిరాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చిన కమిటీ సభ్యులందరిని ఆయన అభినందించారు. దేవాలయ నిర్మాణానికి తన పూర్తి సహకారం అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు జి అంజయ్య గౌడ్, పి నందం గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు కె శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు ఎస్.కె నజీర్, బి గోపాల్, పి యాదగిరి గౌడ్, మహమ్మద్ వాజిద్, జి హరికిరణ్ గౌడ్, డి. అరవింద్ కుమార్, ఎం నిరంజన్ గౌడ్, ఎం రమేష్ నాయి , ఇబ్రహీం ఖాన్ , ఎన్ బాబు రాజ్, జి రవి కిరణ్ గౌడ్, కె. శేఖర్ రెడ్డి , బి శంకర్, డి దశరథ్ , ఏ వెంకటేష్ , డి.ఎస్ శివరాజ్, సత్యనారాయణ , ఎన్ నాగరాజు, కే బాబురావు, విజయసారథి, జ్ఞాన్ సింగ్, సి హెచ్ గోవర్ధన్ రెడ్డి, రామ్మోహన్ , పి మోహన్, బద్దం దాస్ గౌడ్, పుంజాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆదరణ అనాదాశ్రమం లో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న ఎం. పవిత్ర

# అనాదలైన చిన్నారుల మధ్య పుట్టిన రోజు వేడుకలు

బుద్వేల్, ఫిబ్రవరి16(ప్రభాత ఉదయం) : బుద్వేల్ సాయి కృష్ణ కాలనీకి చెందిన మినుముల గంగాధర్ – మినుముల ప్రేమీల చిన్న కుమార్తె ఎం పవిత్ర తన పుట్టినరోజు వేడుకలను కిస్మత్ పూర్ లో గల ఆదరణ అనాధాశ్రమంలో శుక్రవారం రాత్రి జరుపుకున్నారు. చిన్నారులు, అనాదల మధ్య పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎం. గంగాధర్, ఎం. ప్రేమీల, బండ్లగూడెం ప్రసాద్, లుంబినీ, ఆదరణ ట్రస్ట్ నిర్వాహకులు మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ ఏసీపీగా అబ్దుల్ ఖాదర్ బాధ్యతలు స్వీకరణ



బుద్వేల్, ఫిబ్రవరి16(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీగా అబ్దుల్ ఖాదర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు . చార్మినార్ సర్కిల్ లో ఏసీపీ గా పనిచేసే ఆయన రాజేంద్రనగర్ కు బదిలీపై వచ్చారు . ఇప్పటివరకు రాజేంద్రనగర్ లో ఇంచార్జ్ ఏసీపీ గా పనిచేస్తున్న కృష్ణమోహన్ ఖైరతాబాద్ లోని ఆయన పూర్వ స్థానానికి వెళ్లారు.

# హైదర్ గూడలో చైన్ స్నాచింగ్



నిషిత

బుద్వేల్, ఫిబ్రవరి16(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ జనప్రియ అపార్ట్మెంట్ సమీపంలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో చైన్ స్నాచింగ్ జరిగింది . అదే ప్రాంతానికి చెందిన నిషిత (30 )షాపింగ్ కోసమని బయటకు వచ్చింది. ఆ సమయంలో యాక్టివా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు మంగళసూత్రాన్ని లాక్కొని పారిపోయారు. దీంతో ఆమె రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు . సీసీ ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు.



అగ్రిటెక్ సౌత్ - 2024 సదస్సు ను ప్రారంభిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# రాజేంద్రనగర్‌లో అగ్రిటెక్ సౌత్ -2024 ప్రారంభం

బుద్వేల్, ఫిబ్రవరి16(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆవరణలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియ ఇండస్ట్రీస్ సహకారంతో 4వ సారి నిర్వహించబడుచున్న "అగ్రి టెక్ సౌత్ -2024" ప్రదర్శనను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భముగా వ్యవసాయ, అనుభ%శీ%ధ రంగాలకు సంబంధించి ప్రవేట్ కంపెనీలు, ప్రభుత్వ విభాగాలు ఏర్పాటు చేసిన, ప్రదర్శనకు ఉంచిన స్టాల్స్ ని సందర్శించడం జరిగినది. ఈ ప్రదర్శనలో వివిధ కంపెనీలకు చెందిన డ్రోన్ పరికరాలు, లేజర్ గైడెడ్ పరికరాలు, రోబోటిక్ యంత్రాలు, సోలార్ పరికరాలు, ఆధినిక ట్రాక్టర్లు మరియు పనిముట్లు, సోలార్ సంబంధిత పనిముట్లు వ్యవసాయ ఉత్పాదకాలు, కొత్త వంగడాలు ఉంచడం జరిగి%శీ%ది. ఈ ప్రదర్శన 16-18 వ తేదీ వరకు జరుగుతుంది. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ లో భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన ఇక ముందు జిల్లా కేంద్రాలలో, మండల కేంద్రాలలో దాకా రైతు వేదికలదాకా తీసుకెళ్లినట్లైతే ఈ విజ్ఞానాన్ని రైతుల ముంగిటకు తీసుకెళ్ళి అవకాశం కలదు అన్నీ అన్నారు . అప్పుడే ప్రయోగాయశాల పరిశోధన ఫలితాలు రైతులకు అందుతాయి అన్నారు. ప్రపంచములో ఎక్కడ అత్యుత్తమ టెక్నాలజీ లభించిన అది తెలంగాణ రాష్ట్ర రైతులకు అందుబాటులోకి వచ్చే విధంగా ఇక్కడ పారిశ్రామిక వేత్తలు, అధికారులు కృషి చేయాలని కోరారు. 30 సంవత్సరాల క్రితం తాను స్వయంగా ఖమ్మం జిల్లాలో అప్పటి ముఖ్యమంత్రి సహకారంతో ప్రవేశపెట్టిన డ్రిప్ టెక్నాలజీ, ప్రవేశ పెట్టిన ఆయిల్ పామ్ పంట రైతులకు ఎంతో లాభం చేకూర్చిందని తెలియజేసారు. అదే విధంగా మనం తీసుకొచ్చే ఏ పరిజ్ఞానం అయినా చిన్న, సన్నకౌలు రైతులను దృష్టిలో ఉంచుకొని వారికి ప్రయోజనకర%శీ%గా ఉండేటట్లు చూడాలని కోరారు అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మరియు తమ యొక్క ముఖ్య ఉద్దేశ్యము రైతు మొహంలో ఆనందం చూడాలని దానికి తగ్గట్లు ప్రతి ఒక్కరు అనగా శాస్త్రవేత్తలు, ఆవిష్కరణకర్తలు, కంపెనీలు, అధికారులు కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. మీ అందరి సహకారాలతో వ్యవసాయ రంగములో గుణాత్మకమైన మార్పులు తీసుకురాగల నమ్మకం తనకుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా రోని కొఫ్మన్ ప్రొఫెసర్ కార్నెల్ యూనివర్సిటీ గారు, మాట్లాడుతూ టెక్నాలజీ రైతులకు అందుబాటులో తీసుకు వచ్చినట్లయితే, ఇప్పుడు రైతాంగం ఎదురుకు%శీ%టున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపెట్టవచ్చాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషనర్ రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తొలి ప్రాధాన్యం వ్యవసాయ రంగమని దానికి అనుగుణంగా, రానున్న కాలంలో పెట్టుబడి సాయం 10,000 నుండి 15,000 రూపాయలు పెంచడం, అన్నీ రైతు వేదికలలో దృశ్య మాద్యమములు ఏర్పాటు వంటివి రానున్న కాలంలో చేపడుతారని తెలియచేసారు. సమాఖ్య చైర్మన్ సి.శేఖర్ రెడ్డి , అధికారులు డా. బి.గోపి, అశోక రెడ్డి, డా. ప్రవీణ్ రావు, అనిల్ కుమార్, తెలంగాణ జిల్లాల నుంచి వచ్చిన రైతులు అధికారులు పాల్గొన్నారు.



ఆరాంఘర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

# సీఐటీయు రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ విజయవంతం



కాటేదాన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

బుద్వేల్, ఫిబ్రవరి16(ప్రభాత ఉదయం) : దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా సీఐటీయూ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బచ్చలకూర స్వామి, క్లస్టర్ కోశాధికారి భాస్కర్ అధ్యక్షత కాటేదాన్ లో ర్యాలీ, ఆరాంఘర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, రాజేంద్రనగర్ మండల సిఐటియు కన్వీనర్ జె. రుద్ర కుమార్ గారు, సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జీ కురుమయ్య లు పాల్గొన్నారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు కాటేదాన్ కార్యాలయంలో, కాటేదాన్ చౌరస్తా దగ్గర, కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా నుండి ఆరాంఘర్ చౌరస్తా వరకు ఆటో. బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు, ఇండిపెండెంట్ ఫెడరేషన్ లు సంయుక్త కిసాన్ మోర్చా ఉమ్మడిగా ఫిబ్రవరి 16వ తేదీన అఖిల భారత గ్రామీణ బంద్ కు పిలుపునిచారన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, ప్రతి కార్మికునికి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలన్నారు. వ్యవసాయ రంగం రైతు చట్టాలను రద్దు చేయకుండా యధావిధిగా పాత పద్ధతిలోనే కొనసాగించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అందులో భాగంగానే ఈ సమ్మె కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు భవన నిర్మాణ రంగం కార్మికులు, ట్రాన్స్పోర్ట్ కార్మికులు, ఆటో రంగం కార్మికులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్మికులతోపాటు అనేక రకాలలో పనిచేసే కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు సారా బేగ%శీ%, మాధవి, ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాలు లక్ష్మీరాణి, సబిత, మధ్యాహ్న భోజనం నాయకురాలు లక్ష్మి, అనసూయ హమాలీ రంగం నాయకులు ప్రవీణ్, సచిన్ ట్రాన్స్పోర్ట్ రంగం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాలే రాజు, ఇమ్రాన్ కాటేదాన్ ఇండస్ట్రియల్ నాయకులు సువార్త, సుజాత కిషోర్ రాజు బిల్డింగ్ రంగం నాయకులు బీసీ డబ్ల్యూ కార్యదర్శి వెంకటయ్య, శ్రీనివాసులు, పార్వతి, మొగులయ్య, చంద్రశేఖర్, రంగస్వామి, గోకార్వలి, బెల్లే కృష్ణ, కపిట రాజు, నాగేష్, వెంకటేష్, యాదయ్య, పర్వతాలు మొదలగు కార్మికులు పాల్గొనడం జరిగింది.



జెడ్పి చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మహేందర్ రెడ్డి దంపతులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

శంషాబాద్, ఫిబ్రవరి 16, (ప్రభాత ఉదయం) బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి లను రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి అభినందించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, టిపిసిసి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్, కాచారం మాజీ సర్పంచ్ కుమ్మరి జగన్నాథం వారిని కలిసి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.




ఆరాంఘర్ చౌరస్తాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

# కార్మికుల 44 చట్టాలను పునరుద్ధరించకుంటే ప్రధాని మోడీని గద్దె దించుతాం

బుద్వేల్, ఫిబ్రవరి 16 (ప్రభాత ఉదయం) : దేశవ్యాప్త కార్మిక సంఘాల గ్రామీణ బంద్ కు మద్దతుగా రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని ఆరాంఘర్ చౌరస్తాలో శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించడం జరిగింది . అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా ప్రాణాలర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికులకు, రైతులకు అన్యాయం చేస్తున్న సందర్భంలో నేడు భారతదేశమంతా గ్రామీణ భారత్ బంద్ పిలుపునివ్వడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ గత ఎన్నికల్లో ఏడాదికి కోటి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తానని విదేశాలలో ఉన్న నల్ల డబ్బులు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ప్రజల బ్యాంకు ఖాతాలో వేస్తానని చెప్పి ఇప్పటివరకు అది అమలు చేయకపోగా పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ కిరోసిన్ ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచినాడు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేయాలని ఆలోచనను మానుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి రంగంలో పనిచేసే కార్మికులందరికీ కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో జీవోలను తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకుఈ పోరాటము ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, టీ.ఆనంద్, ఏ.సాయిలు, ఏ.రాజు, పెంటయ్య, అంజి, బాల్ రాజు, ప్రేమీల, సంతోష, సునీత, లక్ష్మమ్మ, శ్యామలమ్మ ,శాంతమ్మ, నాగమ్మ ,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్తాపూర్‌లో ఎస్సెన్షియా సెలూన్ లాంజ్ ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి





ఎస్సెన్షియా సెలూన్ లాంజ్ ను ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి. చిత్రంలో నిర్వాహకురాలు స్వాతీ రెడ్డి




ఎస్సెన్షియా సెలూన్ లాంజ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మోడల్స్

### హైదరాబాద్ అత్తాపూర్‌లో సరికొత్త అనుభూతితో కూడిన సెలూన్ లాంజ్

### అందుబాటులోకి అధునాతన పరికరాలతో సేవలు

### ఆహ్లాదాన్ని కలిగించే వాతావరణం ఏర్పాటు

బుద్వేల్, ఫిబ్రవరి16 (ప్రభాత ఉదయం): హైదరాబాదీలకు సరికొత్త అనుభూతిని అందించే విలాసవంతమైన ఎస్సెన్షియా సెలూన్ లాంజ్‌ను చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి అత్తాపూర్‌లో శుక్రవారం ప్రారంభించారు. అందాల ప్రపంచంలో ఇది మరో మెట్టు అని, వ్యక్తిగత సౌందర్యం, కేశ సంరక్షణ కోసం అంతర్జాతీయ సంస్థలతో పోటీ పడే విధంగా, ఆధునిక పద్ధతుల్లో సేవలు అందించేందుకు అత్తాపూర్‌లో ఏర్పాటు చేయడాన్ని ఎంపీ రంజిత్ రెడ్డి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎస్సెన్షియా సెలూన్ లాంజ్ నిర్వహకులు స్వాతిరెడ్డిని అభినందించారు. స్త్రీలతో పాటు పురుషులకు కూడా హెయిర్ కటింగ్, స్టైలింగ్, కలరింగ్, ఫేషియల్, చేతులను, పాదాలను అందంగా తీర్చిదిద్దే పద్ధతి, స్కిన్ కేర్.. ఇలాంటి ఎన్నో సర్వీసులుతో కూడిన ఎస్సెన్షియా సెలూన్ లాంజ్ ఈ తరం యువతకు చక్కని వేదిక అని టెలివిజన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షరీఫ్ అన్నారు. దూరదర్శన్ మాజీ డైరెక్టర్ విజయ భగవాన్ , ప్రముఖ న్యాయవాది సురేష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహకులకు శుభాకాంక్షలు అందించారు. యువత ఆలోచనల తగిన రీతిలో సౌందర్య కాంక్షలను దృష్టిలో పెట్టుకొని నగరం నడి బొడ్డున ప్రపంచ స్థాయి సెలూన్ "ఎసెన్షియా సెలూన్ లాంజ్"ను ఏర్పాటు చేసినట్టు సెలూన్ లాంజ్ నిర్వహకులు స్వాతిరెడ్డి తెలిపారు. పురుషులకు, స్త్రీలకు ఆధునిక స్టైల్స్ లో, ఫ్యాషన్లలో సేవలు అందిస్తూ సరికొత్త ఫ్యాషన్ పరిచయం చేస్తామన్నారు. యువతరానికి నచ్చిన, మెచ్చిన సత్వర సంతృప్తికర సేవలు అందించడానికి ఆధునిక ఫ్యాషన్లలో ట్రైనింగ్ పొందిన ఎక్స్‌పర్ట్స్ తమ దగ్గర ఉన్నారని తెలిపారు. బెస్ట్ ప్రైస్, బెస్ట్ సర్వీస్ అందిస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో కూడిన సెలూన్ ఇంటీరియల్, అధునాతన సీటింగ్, ఇటాలియను థీమ్ వంటివి కస్టమర్‌లకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని, సెలూన్‌లో నెయిల్ టెన్షన్స్, జెల్ పాలిష్, రిఫిల్స్ వంటి అనేక సేవలను అందిస్తున్నామని తెలిపారు. స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కల్పించడంలో ఎస్సెనుషియా సిబ్బంది ముందుంటారని ఎస్సెనుషియా నిర్వహకులు స్వాతిరెడ్డి చెప్పారు. అంతేకాదు స్పెషల్ మేకప్‌తో పెళ్లికూతురును అందాల రాణిగా తీర్చిదిద్దుతామన్నారు. గోళ్ల అందాన్ని ఇనుమడింపజేసేందుకు పెయింట్, డెకొరేట్ వంటి నెయిల్ ఆర్ట్ సేవలు అందిస్తున్నామన్నారు. కాఫీ, జ్యూస్ తాగుతూ, ఆహ్లాదకరమైన సంగీతం వింటూ ఎస్సెనుషియా సర్వీసులు అందుకునే అవకాశం ఇక్కడ మాత్రమే లభిస్తుందని నటుడు సోహెల్ అన్నారు. చిన్నచిన్న లోపాలు కూడా బయటకి కనిపించకుండా చేసేందుకు హెయిర్ బ్రష్, హెచ్‌డీ మేకప్ టెక్నిక్స్ ఉపయోగిస్తున్నారని, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే సకల సాంకేతికత, నైపుణ్యత, సృజనాత్మకత, ప్రపంచ స్థాయి శిక్షణ పొందిన నిపుణులు అత్తాపూర్‌లో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయేన్సర్స్ తెలిపారు.

# రూ.41.77 కోట్లతో కౌన్సిల్ బడ్జెట్ ప్రతిపాదన

## చెత్త సేకరణ ఆటో డ్రైవర్లను విధులోకి తీసుకోవాలి: కౌన్సిలర్ త్యాగరాజు

## దౌదర్ పల్లి వార్డుపై పాలకులు నిర్లక్ష్యం దోరణి: కౌన్సిలర్ దౌలు

## తప్పుల తడకగా మున్సిపల్ బడ్జెట్.. మండిపడ్డ కౌన్సిలర్లు




కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్



కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16(ప్రభాత ఉదయం)గద్వాల పురపాలక సంఘానికి సంబంధించి 2024-2025 సంవత్సరానికి బడ్జెట్‌ను మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రారంభ నిల్వ రూ. 43.86 లక్షలు, అంచనా ఆదాయం రూ. 22.05 కోట్లు, మొత్తం అంచనా ఆదాయం రూ. 41.77 కోట్లతో ఆదాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా వివిధ పనుల నిమిత్తం అంచనా వ్యయం రూ.42.19కోట్లు కేటాయించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరం సవరణ, 2024-2025 ఆర్థిక సంవత్సర అంచనా బడ్జెట్ సాధారణ సమావేశం శుక్రవారం గద్వాల పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సర సవరణ, 2024-2025 ఆర్థిక సంవత్సరం మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం, వ్యయాలకు సంబంధించిన నివేదికను సమావేశంలో ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ సమర్పించారు. గద్వాల మున్సిపల్ కౌన్సిల్ లో ప్రవేశపెట్టిన 2024-2025 వ వార్షిక బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందని, బడ్జెట్ పద్దుల పుస్తకంలో క్రమ సంఖ్య లేదని, అంకెల మార్పుతో కూర్చినదే తప్ప వాస్తవికత లేదని కౌన్సిలర్లు ఆరోపించారు.

### పలు తీర్మణాలకు అమోదం

మున్సిపల్ కౌన్సిల్ లో ప్రవేశపెట్టిన పలు తీర్మాణాలు అమోదించారు. గద్వాల పట్టణంలో ప్రతి యేటా శ్రీ భూలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించు తెపోత్సవం, రథోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ తీర్మాణం చేయడంతో అందరు ఆమోదించారు. అదే విధంగా పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో కుక్కలను పట్టివేయడానికి ప్రత్యేక సిబ్బందిని రప్పించి పట్టివేసి అడవులోకి వదిలివేసినట్లు దీనికి సంబందించినిధులు మంజూరు చేస్తున్నట్లు తీర్మాణం చేయడం కౌన్సిల్ లో అమోదించారు.

### చెత్త సేకరణ ఆటో డ్రైవర్లను విధులోకి తీసుకోవాలి: కౌన్సిలర్ త్యాగరాజు

గద్వాల మున్సిపాలిటిలో ఏళ్ల తరబడి ప్రతి రోజు వార్డులలో చెత్తను సేకరించే పనిలో ఆటో డ్రైవర్ గా ఉంటున్న వారిని వారి హెల్పర్లను ఉన్నపలంగా తొలగించడంతో వారి కుటుంబాలు వీధిన పడే అవకాశముందని ఈ సందర్భంగా 17 వ వార్డు కౌన్సిలర్ త్యాగరాజు ఆవేధన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ లకు తెలియకుండానే చెత్త సేకరణ ప్రైవేట్ ఏజెన్సీ వాళ్లకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. చెత్త సేకరణకు వచ్చే ప్రైవేట్ ఏజెన్సీ వాళ్లను చూసి మహిళలు భయబ్రాంతులకు గురవుతున్నారని సభాదృష్టికి తీసుకెళ్లారు. తొలగించిన డైలీ డ్రైవర్లను వెంటనే విధులోకి తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్ల అభిప్రాయం మేరకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెల్తామని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు.

### సమస్యలపై పాలకులు నిర్లక్ష్యం ధోరణి అవలంభిస్తున్నారు: కౌన్సిలర్ టి.దౌలు

గద్వాల మున్సిపాలటి 7వ వార్డులో తాగు నీటి అవసరలా కోసం 18 అడుగుల ట్యాంకర్ నిర్మించారని, కనీసం 6అడుగుల మేర త్రాగు నీరు స్టోరేజ్ కాకపోవడంతో కాలనీ వాసులకు త్రాగు నీరు అందడంలేదని కౌన్సిలర్ టి.దౌలు సభా దృష్టికి తీసుకెళ్లగా.... గద్వాలకు గత వారం రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రావడంలేదని, ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడం, మరమ్మతులు కారణంగా త్రాగు నీరందించలేకపోయామని చైర్మన్ బిఎస్ కేశవ్ సమాదానం ఇచ్చారు. పలు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లేందుకు కౌన్సిలర్ ప్రయత్నించగా కౌన్సిల్ సమావేశాన్ని ముగిసినట్లు ప్రకటించారు. దీంతో అసహానానికి గురైనా కౌన్సిలర్ మైక్ ను విసిరి వేసి కౌన్సిల్ సమావేశం నుంచి వెళ్లిపోయాడు. 7వ వార్డు సమస్యలపై పాలకులు నిర్లక్ష్యం ధోరణి అవలంభిస్తున్నారని మండిపడ్డారు.

### వీధికుక్కల పట్టివేతపై కౌన్సిల్ లో చర్చ

గద్వాల మున్సిపల్ పరిధిలో వీది కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో కుక్కల ను పట్టడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి కుక్కలను పట్టి అడవులోకి వదిలివేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ అన్నారు. కాని కుక్కలను పట్టడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కుక్కల పట్టివేత నిలిపివేసినట్లు చైర్మన్ పేర్కొన్నారు. కుక్కల సంతానం పెరగకుండా చర్యలు తీసుకోవడమే తప్ప మరో మార్గం లేదన్నారు. వీధి కుక్కల బెడద కారణంగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, దీనిపై సమాలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో గద్వాల మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు, ఇంచార్జి మున్సిపల్ కమీషనర్, డి.ఇ. ఇ. సంపదీప్ వరల్డ్, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.



రథసప్తమి సందర్భంగా పల్లకి ఊరేగింపు లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

# కన్నుల పండుగగా సీతారాముల మాస కళ్యాణం

## భక్తులతో కిటకిటలాడిన అమ్మపల్లి ఆలయం

శంషాబాద్, ఫిబ్రవరి 16, (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి నెల నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం శుక్రవారం రథసప్తమి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. రథసప్తమి రోజు సీతారామ కళ్యాణం ఉండడంతో స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తరించడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దేవాలయం వద్ద తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరారు. జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, బూర్కుంట సతీష్ దంపతులు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సందనవెల్లి శ్రీనివాస్, నీరటి అశోక్, అడియాల మహేష్ కుమార్, గుండాల విశ్వనాథ్, స్థానిక టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నీరటి శేఖర్ ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ బూర్కుంట గోపాల్, తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ బద్ధమైన భాజాభజంత్రీలతో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.




అమ్మపల్లి దేవాలయం

# సకల జనుల బంద్ విజయవంతం

## ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాములు

## దేశవ్యాప్త కార్మికుల సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం

హైదరాబాద్, ఫిబ్రవరి 16(ప్రభాత ఉదయం) కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ కార్మిక, రైతాంగ, ప్రజా సమస్యల పరిష్కారానికై చేపట్టిన దేశవ్యాప్త బందు సంపూర్ణంగా సఫలీకృతమైంది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రాములు యాదవ్ ఆధ్వర్యంలో కార్మికులు నినాదాలు చేస్తూ బందుకు పిలుపునిచ్చారు. సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి ఏ వెంకట్ రామ్ రెడ్డి, ఏఐటీయూసీ బాలాపూర్ మండల కార్యదర్శి ఎం. నరేందర్, కె. శేఖర్ ,పి రాజు .కార్మికులు, ఆటో రిక్షా డ్రైవర్స్ భవన నిర్మాణ కార్మికులు హమాలి కూలీలు ప్రజలు పాల్గొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 10 సంవత్సరాలు పూర్తైనా రైతాంగ, కార్మిక, ఉద్యోగ వర్గాల, ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుంది... అచ్చాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఈ పదేళ్ళ కాలంలో ప్రజలకు ఏమీ ఒరగలేదన్నారు.. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు. కానీ నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని అన్నారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయి. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయి. 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు. 2019 - 2022 మధ్యకాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పొరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయింది. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారు. మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారాయి. ఫిబ్రవరి ధరలను నియంత్రిస్తామని



వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయి అన్నారు. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందిని అన్నారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చింది. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని అన్నారు. నమ్మె హక్కును కాలరాస్తున్నది. పిఎఫ్., ఇఎస్ఐఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నది. కనీస వేతనం నెలకు రూ. 26,000/-లు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించటం లేదు. కోట్లాది మంది కార్మికులకు వర్తించే ఇపిఎస్ నెలకు రూ.10,000/-లకు పెంపు, పాత పెన్షన్ (ఓపిఎస్) స్కీం పునరుద్ధరణకు పూనుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నది అన్నారు . వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతున్నది. నేషనల్ మానిటైజేషన్ పైప్లన్ (ఎన్ఎంపి) పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నది. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది. సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వప్రయత్నం చేస్తున్నది. కార్మికులు, మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదార్లుగా వున్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడింది. కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తున్నది. ఈ విధానాలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పు తెస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కొద్దోగొప్పో ఉపాధి కల్పనకు సుదీర్ఘ ప్రజా పోరాటాలు పార్లమెంట్ లో వామపక్షాల కృషి వల్ల ఉపాధి హామీ పథకం వచ్చింది. ఈ పథకాన్ని ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది. ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని, రూ.600/-లు రోజువారీ వేతనం ఇవ్వాలన్న డిమాండ్ను ఖాతరు చేయడం లేదు. 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్ సి (కనీస మద్దతు ధర ) చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబట్టుకోలేదు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఎసి 2o50% ఉండేలా చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టం తీసుకురావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ (సవరణ) చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, 3 రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుదీర్ఘ కాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై దేశవ్యప్త బంద్ విజయవంతమైందన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ నాయకులు

# మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేశారు: ఎమ్మెల్యే జిఎంఆర్‌ది

## అసెంబ్లీలో అవగాహన రహితంతో ప్రస్తావించటం సరైనది కాదు

## ప్రస్తావించిన అంశాలను ఖండించిన కొత్తకోట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

కొత్తకోట, ఫిబ్రవరి 16(ప్రభాత ఉదయం) దేవరకద్ర శాసనసభ్యులు జి.మదుసూదన్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించిన అంశాలను కొత్తకోట మండలం బి ఆర్ ఎస్ నాయకులు ఖండించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... దేవరకద్ర నియోజకవర్గంలో విద్య, వైద్యం పై ఎలాంటి అభివృద్ధి జరుగలేదని చెప్తూ ముఖ్యమంత్రి , ఆరోగ్యశాఖమంత్రి కి విన్నవించుకుంటూ దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రిని, కొత్తకోటలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని పట్ల తీవ్రంగా ఖండించారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి కొరకు వైద్యశాఖ కమిషనర్ కు గత సంవత్సరం జూలై 27వ తేదీ 35 కోట్లతో ఆసుపత్రి కొరకు నిధులు మంజూరు చేయించి అన్ని అనుమతులతో నాలుగో తారీఖు అక్టోబర్ 2023 రోజు గత ప్రభుత్వ గౌరవ ఆరోగ్యశాఖ మాత్యులు టి. హరీష్ రావు గారిచే కొత్తకోటలో పెద్ద ఎత్తున ప్రజల సమక్షంలో కొత్తకోట పట్టణంలో ఆసుపత్రులకు శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ పనులకు టెండర్లు పూర్తి చేసి ఆ పనిని కాంట్రాక్టర్లకు అప్పగించారు .అదేవిధంగా కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి కొరకు ఐదు కోట్ల 75 లక్షలతో 23 సెప్టెంబర్ తెలంగాణ ప్రభుత్వం జీవో ఇస్తూ పూర్తిగా అనుమతులతో మంజూరు ఇస్తూ టెండర్లకు పిలవడం జరిగిందన్నారు. ఈ ఆసుపత్రికి కూడ అక్టోబర్ 4 న గత ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చే శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ఈ పనులను తొందరగా పనులను పూర్తి చేయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామ న్నారు. మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని అసలు మంజూరు కాలేదని చెప్పటం హాస్యాస్పదంగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఒకవైపు అభివృద్ధి పనులు జరుగుతుంటే మరోవైపు ఇటీవల శాసనసభ్యులుగా గెలిచిన జిఎంఆర్ అవగాహన రహితంతో అసెంబ్లీలో మాట్లాడటం విచారకరమన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ జి.వామన్ గౌడ్, యంపిపి గుంత మౌనిక మల్లేష్, మాజీ జడ్పిటిసి సభ్యులు విశ్వేశ్వర్, సిడిసి చైర్మన్ భీసం చెన్నకేశవ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాక బాలనారాయణ, మాజీ వైస్ యంపిపి గుంత మల్లేష్, యంపిటిసి సభ్యులు లక్ష్మిగోవిందు, మాజీ యంపిటిసి సంజీవులు, వినోద్ సాగర్, తప్పేట నాగరాజు తదితరులు ఉన్నారు.

# కొత్తకోట మండల ఎంపీడీవోగా చెన్నమ్మ



నూతన ఎంపీడీవో చెన్నమ్మ ను సన్మానిస్తున్న ఎంపీపీ మౌనిక

## నూతన ఎంపీడీవో చెన్నమ్మ సన్మానించిన ఎంపీపీ మౌనిక

కొత్తకోట, ఫిబ్రవరి 16(ప్రభాత ఉదయం) కొత్తకోట మండల ఎంపీడీవో గా చెన్నమ్మ బదిలీపై శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో బదిలీపై వచ్చిన నూతన ఎంపీడీవో చెన్నమ్మ ను మండల ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్ పి టి సి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మండల తహసిల్దార్ బాల్ రెడ్డి సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఏపిఎం రాజశేఖర్ రెడ్డి , ఏ పీ ఓ రాములు, ఎం పి ఓ రవీందర్ బాబు, ఎంపీటీసీలు గోవింద్ నాయుడు, లక్ష్మణ నాయక్, మాజీ ఎంపీటీసీ సంజీవులు, మాజీ సర్పంచులు చంద్రకళ గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్ ,ఆశన్న నాయకులు కృష్ణ గౌడ్,రంజిత్ రెడ్డి, సతీష్ రెడ్డి, నాగరాజు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.